



# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)







Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 227 | మంగళవారం 19- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి రండి

: ఫిలిం ఫెడరేషన్ సభ్యులతో చిరంజీవి



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** వేతనాలు పెంపు కోసం గత 15 రోజులుగా సినీ కార్మికులు స్ట్రైక్ చేస్తున్నారు. కానీ నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య చర్చలు సఫలం కావడం లేదు. ఈ అంశంపై సోమవారం ఫిలిం ఫెడరేషన్ సభ్యులు చిరంజీవితో భేటీ అయ్యారు. తమ సమస్యలను చిరంజీవికి చెప్పుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన భేటీలో కార్మిక సంఘాల సమస్యలను విన్నారు చిరంజీవి.

## ఏపీలో నూతన బార్ పాలసీ..



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు.





# మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు..

- బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకి: ప్రధాని మోదీ, కిషన్ రెడ్డిపై ఫైర్
- బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ వద్ద ధర్నా చేశాం
- 56% వెనుకబడిన వర్గాలు ఉన్న రాష్ట్రానికి బీసీ రిజర్వేషన్ అవసరం
- సర్వాయి పాపన్న విగ్రహం తెలంగాణ గర్వంగా నిలుస్తుంది
- ఖిలా షాపూర్ కోట పరిరక్షణకు చర్యలు తీసుకున్నాం
- కులగణనతో బహుజన హక్కులు నిరూపించాం
- గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం
- సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల కోసం ఎంత వరకైనా పోరాడుతామన్నారు సీఎం రేవంత్. బీసీ బిల్లుకు ప్రధాని మోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డు పడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని మాజీ సీఎం కేసీఆర్ 2018లో చట్టం తెచ్చారని.. ఆ చట్టాన్ని తొలగించడానికే తాము ఆర్డినెన్స్ తెచ్చామన్నారు రేవంత్. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపన చేసిన సీఎం..అనంతరం రవీంద్ర భారతిలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు..

ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. ఆరు నెలలుగా బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలు నిర్వహించాలంటే చట్టం అడ్డంగికిగా ఉందని చెప్పారు.. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నేతలు మొండి వాదన చేస్తున్నారని ఫైర్ అయ్యారు సీఎం. తెలంగాణలో 56.33 శాతం వెనుకబబడిన వర్గాల ప్రజలు ఉన్నారని చెప్పారు సీఎం రేవంత్.

## ప్రధానిని కలిసి శుభాన్ను శుక్లా.. అభినందించిన మోదీ



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్ను శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా తన అంతరిక్షయానం గురించి ప్రధానికి వివరించారు. మోదీ శుక్లాను ఆలింగనం చేసుకొని అభినందించారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసించారు. అనంతరం శుక్లా తన అంతరిక్ష ప్రయాణం, అనుభవాలను మోదీకి చెప్పారు. శుక్లా ఆదివారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

## సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల రికవరీ : బండి సంజయ్



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యతను వివరించారు.

## ఇండియన్ సినిమాకు హైదరాబాద్ ను కేంద్రంగా నిలుపుతాం

: సీఎం రేవంత్ రెడ్డి



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ నగరాన్ని నిలుపుతామని సీఎం. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సినిమా రంగానికి ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తామని తెలిపారు.

# కూకట్‌పల్లిలో దారుణం

## ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.

పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.

కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు.

## విజన్ లేదు.. ఓన్లీ కమీషన్లే

# రేవంత్ టార్గెట్ : హరీష్ రావు

- చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులేలా? కాంగ్రెస్‌పై ఆగ్రహం
- విజన్ లేని ప్రభుత్వం.. స్కాంగ్రెస్ అంటూ హరీష్ రావు ఫైర్
- సెక్రటేరియట్ ముందు కాంట్రాక్టర్ల ధర్నా - బిల్లుల కోసం పోరాటం
- 20 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పు.. అయినా బిల్లుల్లేవు: హరీష్ రావు విమర్శలు



# కాంగ్రెస్ ఓ చెత్త సర్కార్

కేటీఆర్



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం, ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఓ చెత్త సర్కారని ఘాటుగా విమర్శించారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ పనితీరుతో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయని ఎద్దేవా చేశారు.

## సెప్టెంబర్ 1 న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు -లింగమొల్ల దర్శన్ గౌడ్




## లక్ష మందితో ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవం..

ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి రాముని సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు అదే భద్రాద్రి రాముని సాక్షిగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 21న లక్ష మందితో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేసుకుంటున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భద్రాద్రి నేలపై సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చారిత్రక ఘట్టమని, శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో గృహ ప్రవేశ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

కెరటం న్యూస్



# ఏపీలో నూతన బార్ పాలసీ..

మొదటి పేజీ తరువాయి

గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని వెల్లడించారు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్.

50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

గతంలో కేటగిరీలను బట్టి రూ.7.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉండేదని గుర్తుచేశారు. ఒక్కో బార్‌కి 27 దరఖాస్తులు గతంలోనే వచ్చాయని.. కొన్ని బార్‌లకు 131 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని... వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయని వివరించారు. సోమవారం నుంచి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 28వ తేదీన కలెక్టర్ లాటరీ తీసి ట్రాన్స్‌పరెంట్‌గా బార్లు కేటాయిస్తారని.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తోందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

# మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు..

మొదటి పేజీ తరువాయి

బలహీన వర్గాల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. మత ప్రాతిపాదికన రిజర్వేషన్లకు తావు లేదన్నారు రేవంత్. బీసీలు కూడా రాజ్యాధికారంలో భాగం కావాలన్నారు. తాము చేసిన బిల్లులో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపించాలన్నారు సీఎం.



సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సర్వాయి పాపన్నకు సరైన గుర్తింపు ఉండాలి..అది ఈ రోజు నెరవేరబోతుంది. పాపన్న విగ్రహం తెలంగాణ సామ్రాజ్యానికి స్ఫూర్తిగా ఉండబోతోంది. . ఆనాడే బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించిన యోధుడని చెప్పారు. ఖిలా షాపూర్ కోటను గత ప్రభుత్వం మైనింగ్ లీజుకు ఇచ్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఖిలా షాపూర్ కోట పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ప్రపంచంలోనే ఇండియా మొదటి స్థానంలో ఉండాలని సోనియా గాంధీ ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేశారని చెప్పారు సీఎం రేవంత్ . భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కావడానికి గాంధీ కుటుంబం కారణమని అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని అన్నారు. తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు రేవంత్. ఎన్నో అడ్డంకులు వచ్చినా కులగణన చేసి చూపించాం. తాము చేసిన పనిలో తప్పు ఉంటే చేసి చూపించమని చెప్పామన్నారు. ఎన్నో సార్లు మేదావులతో సమావేశమై చర్చించిన తర్వా కులగణన చేశామన్నారు.

# ఇండియన్ సినిమాకు హైదరాబాద్ ను కేంద్రంగా నిలుపుతాం : సీఎం రేవంత్ రెడ్డి



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ నగరాన్ని నిలుపుతామని సీఎం. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సినిమా రంగానికి ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తామని తెలిపారు. 71 వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో సినిమా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు. అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హనుమాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్‌కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ ను ముఖ్యమంత్రి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహుతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా..

మొదటి పేజీ తరువాయి

## అభినందించిన మోదీ

విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇస్రో చీఫ్ వీ నారాయణన్ సహా పెద్ద సంఖ్యలో జనం శుభాన్షు శుక్లాకు స్వాగతం తెలిపేందుకు వచ్చారు. శుక్లా భార్య కామ్నా, కుమారుడు కియాష్ సైతం విమానాశ్రయానికి వచ్చారు. దాదాపు ఏడాది తర్వాత శుభాన్షు భారత్‌కు వచ్చాడు. ఐఎస్ఎస్‌కు వెళ్లేందుకు అమెరికాలోనే దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందాడు.

ఆక్సియం-4 మిషన్‌కు బ్యాకప్‌గా ఎంపికైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ సైతం శుభాన్షుతో కలిసి స్వదేశానికి చేరుకున్నాడు. శుభాన్షు సోమవారం ప్రధానిని మోదీని కలువగా.. ఆ తర్వాత తన స్వస్థలం లక్నోకు వెళ్లనున్నారు. ఆగస్టు 22-23 తేదీల్లో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ చేసింది. శుభాన్షు భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఈ చర్చను చేపట్టింది. లోక్‌సభలో జరగనున్న చర్చ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడారు 2047 నాటికి చంద్రుడిపై కాలుమోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. ఆక్సియం మిషన్‌ల భాగంగా శుక్లా జూన్ 235న ఫ్లోరిడా నుంచి బయలుదేరి.. జులై 15న భూమికి తిరిగి వచ్చాడు. మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోజ్ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ)లతో కలిసి 18 రోజుల పాటు ఐఎస్ఎస్‌లో గడిపారు. మిషన్‌లో శుభాన్షు 60కి పైగా ప్రయోగాలు, 20 ఔట్రీచ్ సెషన్‌లను నిర్వహించారు.

# విజన్ లేదు.. ఓన్లీ కమీషన్లే రేవంత్ టార్గెట్ : హరీష్ రావు



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కాంట్రాక్టర్లు మరోసారి ఆందోళనకు దిగారు. కమీషన్లు ఇచ్చిన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేస్తూ.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్‌లోని సీఎం రేవంత్ రెడ్డి చాంబర్ ముందు బిల్లుల కోసం నిరసన చేపట్టారు. 20 నెలల్లోనే రూ.2లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిన రేవంత్ సర్కార్.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా వేధించడం దుర్మార్గమని మండిపడ్డారు.

సెక్రటేరియట్‌లో కాంట్రాక్టర్ల ధర్నాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు స్పందించారు. రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చని అభిప్రాయపడ్డారు. మొన్న కమీషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని తెలిపారు. నేడు అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ముందు కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమీషన్లు దండుకుంటున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందని హరీశ్‌రావు తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమీషన్ అని విమర్శించారు. ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడికక్కడ నిలదీస్తారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల రికవరీ : బండి సంజయ్

**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యతను వివరించారు.

సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. సైబర్ మోసాల బాధితుల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే రూ.4631 కోట్ల విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు.

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ లో భాగంగా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ , 1930 - సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ , సైబర్ మల్టీ ఏజన్సీ సెంటర్ , రిపోర్ట్ , చెక్ సస్పెక్ట్ సౌకర్యం, సస్పెక్ట్ రిజిస్ట్రీ, సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్, సైబర్ కమాండోల ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అట్లాగే కేంద్ర రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, న్యాయమూర్తుల సామర్థ్యాల అభివృద్ధికి సైతం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అట్లాగే సోషల్ మీడియా, పత్రికలు, ప్రసార్ భారతి, ఆకాశవాణి ద్వారా సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అందులో భాగంగా 1930 పేరుతో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ జీ-20 సదస్సు, శ్రీ రామ మందిర్ ప్రారంభం, మహాకుంభ్, ఆపరేషన్ సిందూర్ వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి సైబర్ దాడులను విజయవంతంగా ఎదుర్కోవడంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. సైబర్ మోసాల బాధితులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బు రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయాలని, లా ఎన్ఫోర్స్‌మెంట్ ఏజన్సీలకు ఆధునిక పరికరాలు, శిక్షణతో దర్యాప్తు సంస్థల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు, రిపోర్టింగ్, బాధితుల సహాయ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.అత్యవసర కేసుల కోసం సైబర్ కమాండోలు సరైన రీతిలో నియమించాలి.సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు, హెల్ప్‌లైన్ 1930 మరియు cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉత్సాహపరిచే విధంగా స్థానిక భాషల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. NCRPలో నమోదు అయ్యే సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం ఢిల్లీ పోలీస్ లాగానే e-zero FIR విధానాన్ని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు ప్రారంభించే మార్గాలను అన్వేషించాలని సూచించారు.

# కేంద్రం యూరియా ఇవ్వడం లేదు.. పార్లమెంటులో కాంగ్రెస్ ఏంపీల వాయిదా తీర్మానం

**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిందాం.

# లక్ష మందితో ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవం.. ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష

**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి రాముని సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు అదే భద్రాద్రి రాముని సాక్షిగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 21న లక్ష మందితో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేసుకుంటున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భద్రాద్రి నేలపై సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చారిత్రక ఘట్టమని, శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో గృహ ప్రవేశ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తయ్యాయని, ఇందులో 27 ఇళ్లకు సీఎం గృహ ప్రవేశం చేస్తారని వెల్లడించారు. కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

పారదర్శకంగా అర్హుల ఎంపిక..

గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందని మంత్రి పొంగులేటి అభిప్రాయపడ్డారు. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైన వారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, మట్టరాగమయి తదితరులున్నారు.

సీఎం షెడ్యూల్ ఇలా..

ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండాలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ తెలిపారు. ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటలకు ప్రజా సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ ఓ చెత్త సర్కార్ - కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవని రాష్ట్ర ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే.. పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి విధానాలతో ప్రజలు అల్లడిపోతున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రసంగం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు లేకుండా ఆ ప్రసంగాన్ని పూర్తి చేయరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో భవిష్యత్తులో రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పుకొచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ తన పట్టు సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదని పేర్కొన్నారు.

# కూకట్‌పల్లిలో దారుణం, ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య

**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.


పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.

కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి రండి

## : ఫిలిం ఫెడరేషన్ సభ్యులతో చిరంజీవి



**న్యూస్ డెస్క్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** వేతనాలు పెంపు కోసం గత 15 రోజులుగా సినీ కార్మికులు స్ట్రైక్ చేస్తున్నారు. కానీ నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య చర్చలు సఫలం కావడం లేదు. ఈ అంశంపై సోమవారం ఫిలిం ఫెడరేషన్ సభ్యులు చిరంజీవితో భేటీ అయ్యారు. తమ సమస్యలను చిరంజీవికి చెప్పుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన భేటీలో కార్మిక సంఘాల సమస్యలను విన్నారు చిరంజీవి. ఫెడరేషన్ కు ఏ సమస్యలు ఉన్నా తన వద్దకు రావాలని చిరంజీవి చెప్పినట్లు ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. మళ్లీ మంగళవారం కూడా మరోసారి భేట కానున్నారు. దీనికి తోడు ఫెడరేషన్ సభ్యులు జనరల్ మీటింగ్ ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఫిలించాంబర్, ఫిలిం ఫెడరేషన్ సభ్యులను కలిపి చిరంజీవి మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

24 యూనియన్ల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తాం అంటే పెట్టుకోండని చిరు ఓకే చెప్పినట్లు తెలిపారు. ఫెడరేషన్ నిర్ణయాలు, చర్చలు, డిమాండ్లు కార్మికుల అందరికీ తెలియాల్సిన అవసరం ఉన్నందున మీటింగ్ పెట్టుకొమ్మని సూచించినట్లు చెప్పారు. మరోవైపు ఛాంబర్ నుంచి కూడా పిలుపు వచ్చిందని అన్నారు.

కోసం కొట్లాడుతున్నాం.. మాకు 30 శాతం వేతనాలు పెంచుతారని ఆశిస్తున్నాం.. కార్మికుల సమస్యలను నిర్మాతలు అర్థం చేసుకోవాలి.. అని అన్నారు ఫెడరేషన్ సభ్యులు. తమ సమస్యలను ప్రశాంతంగా విన్న చిరు.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని అన్నారు. మరో రెండు రోజుల్లో చిరంజీవి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

# సెప్టెంబర్ 1 న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

## తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు -లింగమొల్ల దర్శన్ గౌడ్

**హైదరాబాద్ బ్యూరో,18 ఆగష్టు (కెరటం న్యూస్):** ఉద్యోగులకు భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, ఉద్యోగులు వృద్ధాప్యంలో పదవీవిరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ లో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సి.పి.ఎస్ రద్దుచేసేవరకు రాజీలేని పోరాటం చేస్తామని, అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వాని ప్రజలకు మధ్య వారధిగా సుమారు 30-35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఈ సి.పి.ఎస్ విధానం వల్ల పదవీవిరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్, హెల్త్ కార్డులు లేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళన చెందుతున్నారని, ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత కాబట్టి ఉద్యోగులకు, ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారిన సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ పాత పెన్షన్ ప్రకటన కోసం రాష్ట్రంలోని 2 లక్షల పై చిలుకు సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాలు ఆశగా ఎదురుచూస్తున్నాయని, ఉద్యోగుల ఆకాంక్షను గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో పెట్టినప్పటికీ కాలయాపన చేయడంతో పదవీవిరమణ పొందిన ఉద్యోగుల




పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని సి.పి.ఎస్ విధానం రద్దు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు భలంగా విశ్వసిస్తున్నారని ప్రభుత్వం త్వరగా సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రకటించి రాష్ట్రంలోని రెండు లక్షల పై చిలుకు ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లెక్కల వీరేశం,మంగ నర్సింహులు, మారం లింగారెడ్డి, లింగం శ్రీనివాస్, క్రిష్ణారావు, మున్నూరు నాగన్న, శోభన్, శిరందాసు రాందాసు,సందీప్ తాహెర్ అలీ, భూలక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దటీజ్ ఎంపీ వద్దిరాజు

## రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి పై కదలిక

## ఎంపీ వద్దిరాజు లేఖకు రైల్వే మంత్రి స్పందన



**న్యూ ఢిల్లీ బ్యూరో,18 ఆగష్టు (కెరటం న్యూస్):** నిత్యం ప్రజల సమస్యల పరిస్కారం కోసం పరితపించే నాయకునిగా పేరున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరో మారు తన ఖమ్మం జిల్లా ప్రజల కోసం అండగా నిలిచారు. జిల్లా కేంద్రానికి చింతకాని మండలం రామకృష్ణాపురం మీదుగా ఖమ్మం నగరానికి చేరుకునే వేలాది మంది ప్రయాణికులకు ఏడున్నర దశాబ్దాలుగా అడ్డంకిగా మారిన రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి పట్టు పట్టి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ఒప్పించి ఎట్టకేలకు అనుమతులు సాధించారు. ఎంపీగా ఖమ్మం జిల్లా ప్రజలకు రైల్వే వంతెన మంజూరు చేసినందుకు గాను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు జిల్లా వ్యాప్తంగా సర్వత్ర ప్రశంసలందుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పై కదలిక వచ్చింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు తెలిపారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర ఆగస్టు 7వ తేదీన రైల్వే మంత్రికి రాసిన లేఖలో.. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తరచూ గేటు మూసి ఉంచడం వల్ల గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



దీనికి స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. ఎంపీ రవిచంద్ర కు తిరిగి లేఖ రాశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం 107 లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణం కోరుతూ చేసిన వినతిపై సాధ్యాసాధ్యలను సంబంధించి సమగ్ర నివేదిక కోరుతూ రైల్వే ఉన్నతాధికారులు ఆదేశించడం జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ లేఖలో బదులిచ్చారు. దీంతో రామకృష్ణాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి.. బ్రిడ్జి నిర్మాణం దిశగా కృషి చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

# త్రివేణిలో నేతాజీ కి నివాళులు



**ఖమ్మం ఎడ్యుకేషన్,18 ఆగష్టు (కెరటం న్యూస్):** ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ వర్ధంతి ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించారని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి ఊరేగింపు ప్రమాదం పట్ల మాజీ ఎంపీ నామ విచారం



**హైదరాబాద్ బ్యూరో,18 ఆగష్టు (కెరటం న్యూస్):** హైదరాబాద్ రామంతపూర్ గోఖలే నగర్ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జరిగిన ఊరేగింపులో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవిత్రమైన వేడుకలో రథం హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను తాకి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ప్రభుత్వం, అధికారులు ముందస్తు భద్రతా చర్యలు పటిష్టం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం, గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని నామ ప్రభుత్వాన్ని కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో,18 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండటం, కాలువలు పొంగిపోవడం జరుగుతున్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో తగిన శానిటేషన్ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్త పారవేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజలకు వైద్య సదుపాయాలు సకాలంలో అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా నామ ప్రభుత్వాన్ని కోరారు.

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునుల అస్వస్థత

ఇటీవల కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న సంఘటనపై నామ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థునులు ఆరోగ్యంగా ఉండేలా పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, తాగునీరు, భోజనం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## పలు ప్రముఖులకు శాలువాతో సత్కారం



**తొర్రూరు,18 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రజల చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన వీర శూరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. సీనియర్ కాంగ్రేస్ నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ– "పాపన్న గౌడ్ సాధారణ గౌడ కుటుంబంలో జన్మించి, తన ధైర్యసాహసాలతో మొఘల్ సుల్తాన్లకు సవాల్ విసిరి, తెలంగాణ గర్వకారణంగా నిలిచాడు. ఆయన వీరత్వం, ప్రజల రక్షణ కోసం చేసిన పోరాటం, నేటి తరానికి ప్రేరణ" అని పేర్కొన్నారు. గౌడ సంఘ అభివృద్ధి కి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

ప్రముఖ న్యాయవాది బండపల్లి వెంకన్న మాట్లాడుతూ-సాధారణ గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్, తన ధైర్యం, పరాక్రమంతో మొఘల్ సుల్తాన్లకు సవాల్ విసిరాడు. ప్రజలపై జరుగుతున్న అన్యాయాలకు, ఆక్రమణలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, స్వయంగా రాజ్యాన్ని నెలకొల్పాడు. ఆయన పాలనలో ప్రజలకు రక్షణ కలిగింది.

రిటైర్డ్ ఆర్మీ ఉపాధ్యాయుడు బొమ్మగాని వీరాస్వామి మాట్లాడుతూ-తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో అజరామరమైన యోధుడు, వీర శూరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆయన వీరత్వం, ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పలు ప్రాంతాల్లో నివాళులు అర్పించారు.

రిటైర్డ్ రైల్వే పోస్టల్ ఉద్యోగి శీలం సమ్మయ్య మాట్లాడుతూ "పాపన్న గౌడ్ నిజమైన ప్రజానాయకుడు. ఆయన పాలనలో రైతులు, కూలీలు, సాధారణ ప్రజలు రక్షణ పొందారు. నేటి యువత ఆయన వీరత్వం, దేశభక్తి నుండి స్ఫూర్తి పొందాలి" అని పేర్కొన్నారు.

అదే విధంగా గ్రామం లో ఉండే సమస్యలు గౌడ కమిటీ హాలు, గౌడ ఫంక్షన్ హాలు వంటివి ఏదో ఒకటి ఉండాలని, దానికి తమవంతు సహాయం చేస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ ప్రత్యేక కార్యక్రమం లో గౌడ కుల పెద్దలను, ఉద్యోగ విరమణ చేసినవారిని, అలాగే ఇటీవల హొదా పెరిగిన వారిని సభపరంగా శాలువాలతో సన్మానించారు. గౌరవం అందుకున్నవారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపన్నఆలోచనలను తమ జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం కృష్ణకిషోర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ రామలింగం, గౌడ కుల పెద్దలు, మాజీ ఎంపీటీసీ నలమాస పెద్ద ఉప్పలయ్య, గడీల ఎల్లయ్య, గౌడ సర్పంచ్ కమ్మగాని బిక్షం, నలమాస సంపత్, రిటైడ్ అగ్రికల్చర్ ఆఫీసర్ గుండగాని సోమయ్య, రిటైడ్ పంచాయతీ సెక్రటరి నలమాస చిన్న ఉప్పలయ్య, ప్రముఖ న్యాయవాది బండపల్లి వెంకన్న, రిటైడ్ ఆర్టీసీ మెకానిక్ నలమాస సోమయ్య, రిటైడ్ టీచర్ బండారి వెంకటనారాయణ (లేట్)- సోమనర్సమ్మ, రిటైడ్ ఆర్టీసీ కండక్టర్ గడీల చిన్న పుల్లయ్య, ఆర్టీసీ కండక్టర్ దీకొండ వెంకన్న, గడీల పుల్లయ్య (ఎల్.ఐ. సి), నలమాస ఉప్పలయ్య, మొగుళ్ళ సంపత్, మొగుళ్ళ శ్రీను, బండారి రామ్మూర్తి, బండారి శ్రీనివాస్, కమ్మగాని వెంకన్న,గడీల స్వామి, నలమాస నర్సయ్య, కమ్మగాని అరుణ్ కుమార్, కమ్మగాని సాయిరాం, గడీల వినయ్ కుమార్, మందుల యాకన్న, మొగుళ్ళ అభిరాం, గ్రామా ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.


# 17 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్లో విరాట్ కోహ్లీకి మాత్రమే సాధ్యమైన 17 ప్రపంచ రికార్డులివే



స్పోర్ట్స్ న్యూస్,18 ఆగస్టు (కెరటం న్యూస్): క్రికెట్ ప్రపంచంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఆగస్టు 18, 2008. ఎందుకంటే, ఈ రోజున ఒక సాధారణ కుర్రాడు క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన అసాధారణ బ్యాటింగ్‌తో ఎన్నో రికార్డులను తిరగరాశాడు. అతనే టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ. ఈ ఆగస్టు 18తో కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 17 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. క్రికెట్ ప్రపంచంలో ఒక చరిత్ర సృష్టించిన ఆటగాడు, సచిన్ టెండూల్కర్ తర్వాత అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా కీర్తి పొందిన ఆటగాడు విరాట్ కోహ్లీ. సరిగ్గా 2008, ఆగస్టు 18న అరంగేట్రం చేసిన కోహ్లీ ఈ సుదీర్ఘ ప్రయాణంలో లెక్కలేనన్ని రికార్డులను తన పేరు మీద లిఖించుకున్నారు. ప్రస్తుతం కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్‌ల నుండి రిటైర్ అయినప్పటికీ ఈ 17 ఏళ్లలో అతను సాధించిన కొన్ని అసాధారణ రికార్డులు ఇప్పటికీ ప్రపంచ రికార్డులుగా నిలిచి ఉన్నాయి. అవేంటో చూద్దాం.

17 ఏళ్లుగా కోహ్లీ నంబర్ 1గా నిలిచిన అసాధారణ రికార్డులు గత 17 ఏళ్లలో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు (27,599) సాధించిన బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు (143), సెంచరీలు (82) సాధించారు. గత 17 ఏళ్లలో ఒకే దేశంపై అత్యధిక శతకాలు (7) సాధించిన రికార్డు కోహ్లీ పేరు మీద ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక ఫోర్లు (2,721), మొత్తం బౌండరీలు (3,027) సాధించిన ఆటగాడు కోహ్లీ. అత్యధికంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు (69), ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు (21) గెలిచారు. ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధిక పరుగులు (3,954), 50ం స్కోర్లు (39) సాధించారు. ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు (15), ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు (3) సాధించారు. అలాగే, అత్యధిక ఐసీసీ అవార్డులు (10) కూడా కోహ్లీకే దక్కాయి. ఐసీసీ టోర్నమెంట్‌ల నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక పరుగులు (1,024), అత్యధిక 50+ స్కోర్లు (10) కోహ్లీ సాధించారు. ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో అత్యధిక పరుగులు (411) సాధించారు. కెప్టెన్‌గా గత 17 ఏళ్లలో అత్యధిక పరుగులు (12,883) సాధించారు. కెప్టెన్‌గా అత్యధిక శతకాలు (41) నమోదు చేశారు. కెప్టెన్‌గా అత్యధిక డబుల్ సెంచరీలు (7) సాధించారు. కెప్టెన్‌గా అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ (27), ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ (12) అవార్డులు గెలిచారు. గెలిచిన మ్యాచ్‌లలో అత్యధిక పరుగులు (18,098) సాధించారు. గెలిచిన మ్యాచ్‌లలో అత్యధిక హాఫ్ సెంచరీలు (88), అత్యధిక సెంచరీలు(58) సాధించారు. గెలిచిన మ్యాచ్‌లలో అత్యధిక డబుల్ సెంచరీలు (6) సాధించారు. ప్రపంచంలో అత్యధిక ఐసీసీ అవార్డులు (10) సాధించిన ఆటగాడు.

# వరల్డ్ కప్ బరిలో అమెరికా, టాంజానియా..
# 16 జట్లలో ఫేవరెట్ ఎవరంటే..!



స్పోర్ట్స్ న్యూస్,18 ఆగస్టు (కెరటం న్యూస్): పురుషుల అండర్ -19 వరల్డ్ కప్ పోటీలకు అమెరికా అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రపంచ కప్ బెర్తు సాధించింది యూఎస్ఏ. దాంతో, మెగా టోర్నీ బరిలో నిలిచిన జట్ల సంఖ్య 16కు చేరింది. రెండేళ్ల క్రితం టాప్-10లో నిలిచిన జట్లతో పాటు ఆతిథ్య జింబాబ్వే అర్హత సాధించింది. మిగతా ఆరు స్థానాలను క్వాలిఫయర్స్ విజేతలు సొంతం చేసుకున్నాయి. జింబాబ్వే, నమీబియా వేదికగా వచ్చే ఏడాది అండర్ -19 ప్రపంచ కప్ జరుగనుంది.

గత ఎడిషన్ ఫైనల్ చేరిన భారత్, ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, ఐర్లాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్‌లో మెరుగైన రన్‌రేటు కారణంగా అఫ్గనిస్థాన్, ఆఫ్రికా క్వాలిఫయర్‌లో నమీబియాను ఓడించిన టాంజానియా బెర్తు దక్కించుకున్నాయి.

# “పరదా నా బెస్ట్ ఫిలిం”

## - అనుపమ



మూవీ న్యూస్,18 ఆగష్టు (కెరటం న్యూస్): సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో రూపొందిన ‘పరదా’ అనే వైవిధ్యమైన కథా చిత్రం ఆగస్ట్ 22న రిలీజ్‌కి సిద్ధమవుతోంది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ “ఇది నా కెరీర్‌లో బెస్ట్ సినిమా. ఆగస్ట్ 22న మీరే నన్ను సమర్థిస్తారు. డైరెక్టర్ ప్రవీణ్ విజన్ అద్భుతం. సినిమా నచ్చితే ఫ్రెండ్స్‌కి సజెస్ట్ చేయండి.”అని అన్నారు . దర్శన రాజేంద్రన్ మాట్లాడుతూ “తెలుగు ప్రేక్షకులకు హాయ్. పరదా మ్యాజికల్ ఫిలిం. థియేటర్లో చూసి ఎంజాయ్ చేయండి.”అని అన్నారు . డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ “విమెన్ సెంట్రిక్ కథ ఇది. తెలుగు సినిమా స్థాయిని చూపించేలా ఉంటుంది. ఫ్యామిలీతో కలిసి సినిమాకి రావాలి. ఇది కంటెంట్ ఓరియెంటెడ్ కమర్షియల్ సినిమా.”అని అన్నారు ప్రొడ్యూసర్స్ విజయ్ , శ్రీధర్ మాట్లాడుతూ “ఇది రెండేళ్ల కష్టానికి ఫలితం. అనుపమ, దర్శన, సంగీత అద్భుతంగా చేశారు. మా టెక్నీషియన్లు, నటీనటులందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా పదేళ్లపాటు గుర్తుండే సినిమా అవుతుంది.” అని అన్నారు . రాగ్ మయూర్ మాట్లాడుతూ “విమెన్ పవర్ థీమ్ ఉన్న సినిమాలు నాకు ఇష్టం. ఈ సినిమా లో భాగం కావడం గర్వంగా ఉంది. అనుపమ, దర్శనతో పని చేయడం ఓ మంచి అనుభవం.”అని అన్నారు .



# సినిమా ఆగితే పస్తులతో పడుకోవాల్సిందే!

## - వి.ఎన్. ఆదిత్య




మూవీ న్యూస్,18 ఆగష్టు (కెరటం న్యూస్): ఒక నిర్మాత, లాభనష్టాలకీ అట్టడుగు కార్మికుల సంక్షేమానికీ సమపాళ్లలో బాధ్యత వహిస్తూ, పదేళ్లలో వెయ్యి కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టాడు. లాభమొచ్చినా, నష్టమొచ్చినా సినిమాలే తీస్తూ, ఇతర వ్యాపారాల లాభాన్ని కూడా ఈ రంగానికే వెచ్చించాడు.

అటువంటి వారిని ప్రోత్సహించాల్సింది పోయి, కులం, రాజకీయాలు, అబద్ధపు ప్రచారాలతో అడ్డుకోవడం అన్యాయమే. యూనియన్లు అసలైన బాధ్యత వహించి, షూటింగులు కొనసాగేలా చూడాలి. ఎందుకంటే సినిమా ఆగిపోతే, లక్షలాది కార్మికుల జీవనం ఆగిపోతుంది.

సినిమా అనేది పని చేసేవారికి అన్నం పెడుతుంది, పని ఆపేస్తే పస్తులు పెడుతుంది. అందుకే షూటింగ్ ఆపడం కాదు, ముందుకు నడిపే మార్గం చూడాలి అని దర్శకులు వి. ఎన్. ఆదిత్య అన్నారు .

# ప్రపంచంలోనే మొట్టమొదటి సినిమా మేకింగ్ రియాలిటీ షో - ‘షో టైం: సినిమా తీద్దాం రండి’



మూవీ న్యూస్,18 ఆగష్టు (కెరటం న్యూస్): ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర (ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్) ఓ విశిష్ట రియాలిటీ షోను ప్రారంభించబోతున్నారు. ‘షో టైం: సినిమా తీద్దాం రండి’ అనే ఈ షో ద్వారా సినిమా రంగంలోకి రావాలనుకునే ఔత్సాహికులకు వినూత్న అవకాశం కల్పిస్తున్నారు.

ఈ షోలో 16 స్క్రిప్టు ఎంపికచేసి, 12 మంది జడ్జీలు వాటిని సమీక్షిస్తారు. చివరికి 4 బెస్ట్ స్క్రిప్టును ఎంపిక చేసి, ఆ సినిమాలకు కావాల్సిన ఆర్టిస్టులు, రచయితలు, టెక్నీషియన్లు (మొత్తం 24 విభాగాల్లో) రియాలిటీ షో నుంచే ఎంపిక చేస్తారు.ఈ సినిమాలు కేవలం 30 రోజుల్లో, ఒక్కో సినిమాకు రూ.1 కోటి బడ్జెట్‌తో పాటలతో సహా పూర్తి చేస్తారు. ఇలా సినిమా తీయడంలో ఉన్న సవాళ్లు, ఖర్చుల నియంత్రణ, ప్రతిభావంతుల ఎంపిక వంటి అంశాలన్నీ ఈ షోలో ప్రతిబింబించబోతున్నాయి.ఈ షో త్వరలో ఓ ప్రముఖ ఓటీటీలో ఇంటర్నేషనల్ లెవెల్‌లో ప్రసారం కానుంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి చేయనున్నారు.